క్లుప్తంగా

చెన్నంపల్లిలో అగులూరప్ప స్వామి దేవర



అగులూరప్ప స్వామిని దర్శించుకున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

బుక్కరాయసముద్రం: మండలంలోని చెన్నంపల్లిలో ఆదివారం జరిగిన అగులూరప్ప స్వామి దేవర కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజహంస శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ గువ్వల రాజశేఖర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కురబ సంఘం నాయకులు పరుశురాం, బండి శీన, ముక్కర ఆది, అరవేటి నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే ఎమ్మార్పీఎస్ మద్దతు



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో–కన్వీనర్ భీమలింగ

గుంతకల్లుటౌన్: బడుగు, బలహీనవర్గాలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీకే తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వై.భీమలింగ అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అణగారిన వర్గాల సంక్షేమం, వారి అభ్యున్నతికి పాటుపడిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనన్నారు. గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే వైవీఆర్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు, పవన్, బీజేపీ కూటమి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంథోని, హనుమేష్, రమేష్, పక్కీరప్ప, హరీష్, వినోద్, మల్లేష్, శేఖర్, సుంకన్న పాల్గొన్నారు.

నాన్న కోసం కూతుర్ల ప్రచారం



ఓటు అభ్యర్థిస్తున్న నైరుతీరెడ్డి, నిషితారెడ్డి

గుంతకల్లు: మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి గెలిపించుకుందామని కూతుర్లు నైరుతీరెడ్డి (మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్), నిషితారెడ్డి కోరారు. ఆదివారం స్థానిక సత్యనారాయణపేటలోని ఒకటో వార్డు ఇన్‌చార్జ్ ఎం.నాగేంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారానికి ముఖ్య అతిథులుగా వారితోపాటు సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, పాటిల్ యుగంధర్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేగా వైవీఆర్, ఎంపీగా శంకరనారాయణను గెలించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు విష్ణు, సుధాకర్‌యాదవ్, మంజు, ఖాసీం భాయ్, బి.నాగేంద్ర, రాజశేఖర్, ధనుంజయ్, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ మోడల్ పరీక్షకు స్పందన



మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులు

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఆదివారం పాలిసెట్ మోడల్ ఎగ్జామ్ నిర్వహించారు. సుమారు 300 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు ఝాన్సీ, నిహారిక, తాజూన్‌కు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గేట్స్ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, పరీక్ష నిర్వాహకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మండలంలోని అయ్యావారుపల్లి మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి(68) శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఆదివారం సాయంత్రం గ్రామంలో ఎమ్మెల్యే కూతుర్లు నైరుతీరెడ్డి, నిషితారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం ఉన్న నేపథ్యంలో శనివారం రాత్రి గ్రామంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో తన ఇంట్లో సమావేశం నిర్వహించారు. నాయకులు అందరూ వెళ్లిపోయాక ఇంట్లోనే ఆయన గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆ గ్రామానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళుర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టండి

- ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు



శనగలగూడూరులో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

పుట్లూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు కోరారు. ఆదివారం మండలంలోని శనగలగూడూరు, ఎస్.కొండేపల్లి, తక్కళ్లపల్లి, గాండ్లపాడు, పోతిరెడ్డిపల్లి, ఎస్.తిమ్మాపురం గ్రామాల్లో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇంటింటికీ రావాలన్నా, అభివృద్ధి కొనసాగాలన్నా జగనన్నతోనే సాధ్యమన్నారు. ప్రతి ఇంటికీ మంచి చేసిన జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. గతంలో చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే విస్మరించి ప్రజలను మోసం చేసిన తీరును గుర్తు చేసుకోవాలన్నారు. మరోమారు సాధ్యం కానీ హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన తెచ్చిన మార్పులను గుర్తించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు చదివే పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా నాడు–నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేశారన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటు ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.రాఘవరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు జనార్దన్‌నాయుడు, మహేశ్వరరెడ్డి, రామాంజులరెడ్డి, బాబు, నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, శివారెడ్డి, జయరామిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రమణారెడ్డి, శేషు, వెంకటేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి, కేశవనాయుడు, నాగభూషణం, శ్రీరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరా ప్రచారం

బుక్కరాయసముద్రం: మండలంలోని ఓబుళాపురం, దండువారిపల్లి, ఏడావులపర్తి, దయ్యాల కుంట పల్లి, వెంకటాపురం గ్రామాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్ ఆదివారం తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

నామినేషన్ కార్యక్రమం జయప్రదం చేయండి

గార్లదిన్నె: శింగనమల నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వీరాంజనేయులు బుధవారం నామినేషన్ వేయనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీస్సులతో వీరాంజనేయ నామినేషన్ వేస్తున్నారన్నారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.

వైవీఆర్‌ను విమర్శించే స్థాయి 'గుమ్మనూరు'కు లేదు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ వాల్మీకి నాయకులు

గుత్తి: కర్నూలు జిల్లా ఆలూరు నుంచి వలస వచ్చి మా ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి, గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదని గుమ్మనూరు నారాయణకు వైఎస్సార్‌సీపీ వాల్మీకి నాయకులు కౌంటర్ ఇచ్చారు. గుత్తి ఆర్ఎస్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్ వాల్మీకి శివ, ఊబిచెర్ల సర్పంచు చిదంబరి, బేతాపల్లి సర్పంచు రాజశేఖర్, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచు కొండయ్య,ఎంపీటీసీలు మాట్లాడారు. గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు సోదరుడు నారాయణ గత శనివారం నోటి కొచ్చినట్లు, వీధి రౌడీలా ఎమ్మెల్యేపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్యేపై మరోసారి నోరు జారితే తీవ్ర పరిణామాలుంటాయని వారు హెచ్చరించారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



గుత్తి ఆర్ఎస్‌లోని ఎస్ఎస్‌పల్లెలో రోడ్‌షో నిర్వహిస్తున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి

గుత్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. గుత్తి ఆర్ఎస్‌లోని శూరసింగనపల్లెలో ఆదివారం రాత్రి ఎమ్మెల్యే రోడ్‌షో నిర్వహించారు. కర్నూలు రోడ్ వద్ద నుంచి ఎస్ఎస్‌పల్లెలోని అంకాలమ్మ గుడి వరకూ రోడ్‌షో సాగింది. అందరికీ అభివాదం తెలుపుతూ రోడ్‌షో కొనసాగించారు. అంకాలమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్ఎస్‌పల్లె గ్రామపెద్దలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. ప్రతిపక్షాల అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుత్తి పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్దన్ రెడ్డి, పట్టణ, మండల సచివాలయాల కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌యాదవ్, రాజ్‌కుమార్‌రెడ్డి మధుసూదన్‌రెడ్డి, పీవీ రంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వరలక్ష్మి కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీపీ కోనా మురళీధర్ రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్‌యాదవ్, నాయకులు చికెన్ వెంకటేస్, శేషు రమేష్ రెడ్డి, షఫీ, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

25న ఎమ్మెల్యే వైవీఆర్ నామినేషన్

గుంతకల్లుటౌన్: గుంతకల్లు వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ఈ నెల 25న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఉదయం 10 గంటలకు హజరత్ మస్తానయ్య స్వామి దర్గాలో ప్రార్థనల అనంతరం బీరప్పగుడి సర్కిల్ నుంచినామినేషన్ మహోత్సవ ర్యాలీ ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. నియోజకవర్గ ప్రజలు, వైఎస్సార్‌సీపీ కుటుంబసభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు వేలాదిగా తరలివచ్చి ఆశీర్వదించాలన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



తాడిపత్రిలోని హరిజనవాడలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పెద్దపప్పూరులో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన రామకోటి కాలనీవాసులతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: పట్టణంలో ఆదివారం 40 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. హరిజనవాడలో జరిగిన ఎన్నికల ప్రచారంలో రామాసీను, పుల్లయ్య, రామక్రిష్ణ, లక్ష్మీనారాయణ, పెద్దయ్య, భాస్కర్, రంగనాయకులు, లింగారెడ్డి, రామ్మూర్తి, శివతో పాటు 20 కుటుంబాల వ్యక్తులకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక కార్యాలయంలో పెద్దవడుగూరు మండలం కిష్టిపాడు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారిలో మాజీ సర్పంచ్ రామకృష్ణ, కృష్ణ, బాలనెల్లూరప్ప, సైదు, నరసింహరాజు, గోపి, బాల ఓబులేసు, రాముడు, మురళీమోహన్, బాలరంగయ్య, చాకలి రవికుమార్ తదితరులు ఉన్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని, ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని గెలిపించుకుంటామన్నారు. అంతకుముందు పట్టణంలోని విజయనగర్ కాలనీలో జరిగిన ప్రచారంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. జగన్‌ను మరోసారి సీఎం చేసుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు.

పెద్దపప్పూరు: ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ జేసీ అనుచరవర్గంలో మార్పు చోటుచేసుకుంటోంది. మండలంలో కేవలం రెండు నెలల వ్యవధిలో దాదాపు 400 కుటుంబాలకు పైగా వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఇన్నేళ్లు జేసీ వెంట ఉన్నా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిలాగా ఎప్పుడూ ఇంతటి ఆప్యాయత జేసీ సోదరులు చూపలేదని పార్టీలో చేరిన వారు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రామకోటి కాలనీకి చెందిన జేసీ అనుచర వర్గం దాదాపు 53 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించడంతో పాటు మీకెలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



గుంతకల్లులో నాకాబందీ నిర్వహిస్తున్న డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి, సీఐలు, సిబ్బంది



యాడికిలో కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ గంగయ్య, సీఐ నాగార్జునరెడ్డి

గుంతకల్లుటౌన్: ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్ రెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం పట్టణంలోని సమస్యాత్మక వీధుల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలన్నారు. గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఏవైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్ సీఐలు రామసుబ్బయ్య, గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

యాడికి: మండలంలోని పోలీస్‌స్టేషన్ నుంచి కోన రోడ్డు, మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఎన్నికల విధులకు విచ్చేసిన కేంద్ర పోలీసు బలగాలతో కలసి ఆదివారం డీఎస్పీ గంగయ్య, సీఐ నాగార్జున రెడ్డి కవాతు నిర్వ హించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అఘాయిత్యాకు పాల్పడకూడదని ప్రశాంత ఎన్నికలకు సహకరిం చాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అలాగే మండలం లోని కోనుప్పలపాడు గ్రామంలో సీఐ నాగార్జున రెడ్డి కార్డన్ సెర్చ్ నిర్వహించారు.

యల్లనూరు: ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎక్కడైనా ప్రలోభ పెట్టినా, బెదిరించినా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటశివారెడ్డి సూచించారు. ఆదివారం అత్యంత సమస్యాత్మక గ్రామాలైన వెన్నపూసపల్లి, నిట్టూరు గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎవ్వరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పుట్లూరు సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ గిరిబాబు, సిబ్బంది ఉన్నారు.

అప్పేచర్లలో నాకా బందీ..

పెద్దవడుగూరు: మండలంలోని అప్పేచర్ల గ్రామంలో ఆదివారం పోలీసులు నాకా బందీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు పలువురు రాజకీయ నాయకుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. యాడికి రూరల్ సర్కిల్ సీఐ రోషన్, ఎస్ఐ శ్రీనివాసులు , సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించండి



మేడిమాకులపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దవడుగూరు: ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల ఇన్‌చార్జ్ వేణుగోపాల్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలో తెలికి, మేడిమాకుపల్లి, మిడుతూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ప్రజలు మరొకసారి వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలి గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీ మాజీ సభ్యుడు చితంబరరెడ్డి, నాయకులు నాగేశ్వరావు, రామన్న, మిడుతూరు మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, గోపీ, మధుసూదన్‌రెడ్డి, నాగరాజు, అశోక్, సర్పంచ్ రామాంజులరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి



ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. మండలంలోని హుస్సేనాపురం, పట్లగిత్తపల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించిన ఘనత సీఎం జగన్‌దేన్నారు. చంద్రబాబు బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, వెంకటరామిరెడ్డి, నాగరాజు, ప్రసాద్, నారాయణస్వామి, రాజారెడ్డి, హర్షవర్దన్, వీరాంజనేయులు, పెద్దన్న, రామాంజనేయులు, రంగనాయకులు, మల్లికార్జున, రమణయ్య, నాగేశ్వరావు , విష్ణు, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమం జయప్రదం చేయండి

పామిడి: గుంతకల్లులో గురువారం నిర్వహించే నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై వెంకట్రామిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండలవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మేధావులు పెద్దఎత్తున తరలిరావాలని పామిడి మండల పార్టీ శ్రేణులు, మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి, పట్టణ, రూరల్ సచివాలయాల కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎం కుమార్‌రెడ్డి కోరారు. ఆరోజు ఉదయం 10 గంటలకు గుంతకల్లు పట్టణంలోని మస్తానయ్య దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే వైవీఆర్ నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అలాగే ఎమ్మెల్యే వైవీఆర్ నామినేషన్ కార్యక్రమానికి నియోకవర్గం వ్యాప్తంగా బీసీలంతా కదిలి రావాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు డేరంగుల ఉదయ్‌కిరణ్ కోరారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



పామిడిలో ప్రచారం చేస్తున్న నాయకులు

పామిడి: సంక్షేమసారథి జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీబీ మంజునాథ్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, రూరల్ కన్వీనర్ కే నారాయణరెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి అన్నారు. ఆదివారం వారు 11, 12, 13, 14 వార్డుల్లో ఆ వార్డుల ఇన్‌చార్జ్‌లు సందీప్, నవీన్‌కుమార్, కుమ్మెత లక్ష్మి, చాకలి సుంకన్న సారథ్యంలో ప్రచారం చేశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తెచ్చి, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలన్నారు కార్యక్రమంలో నాయకులు, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, బీసీసెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, ఆసిఫ్, రజాక్, మహబూబ్‌బాషా, ఫర్యాద్, గౌస్, సునిల్‌రెడ్డి, హుసేన్‌పీరా, రాజు, శివ, మధుసూధన్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, రామాంజి, కృష్ణారెడ్డి, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సజావుగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

గార్లదిన్నె: స్థానిక మోడల్ స్కూల్లో ఆదివారం ఆరో తరగతి ప్రవేశ పరీక్ష సజావుగా జరిగింది. ప్రిన్సిపాల్ సతీష్ మాట్లాడుతూ ఆరోతరగతిలో ప్రవేశం కోసం 305 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 263 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించామన్నారు. పరీక్షలో వచ్చిన మార్కులు, రోస్టర్ ఆధారంగా ఆరో తరగతిలో ప్రవేశం కల్పిస్తామన్నారు.

యాడికి: మండలంలోని మోడల్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 118 మందికి గాను 100 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ మారుతి తెలిపారు. ఆరో తరగతిలో 100 సీట్లు ఉన్నాయన్నారు.

పుట్లూరు: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఓబుళరెడ్డి తెలిపారు. మొత్తం 152 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 139 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు.

నేడు చెన్నమ్మతల్లి తిరునాల

పెద్దవడుగూరు: మండలంలోని రావులుడికి గ్రామంలో వెలసిన చెన్నమ్మతల్లి తిరునాల సోమవారం ముగియనుంది. ఉదయం అమ్మవారి కి ప్రత్యేక పూజలు ప్రారంభిస్తారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి పొంగు పాలు కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం శుడి బండి రథోత్సవం ఉంటుందన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

తాడిపత్రి అర్బన్: స్థానిక టీచర్స్ కాలనీలోని పెన్షనర్ భవనంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు నిర్వహించిన శిబిరంలో కర్నూలు శాంతిరామ్ ఐ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు 30 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 10 మందిని శస్త్ర చికిత్సల కోసం కర్నూలు శాంతిరామ్ ఆస్పత్రికి తరలించినట్లు పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సత్యప్రసాద్‌రెడ్డి తెలిపారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



గుత్తి ఆర్ఎస్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గుత్తి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని పట్టణ కన్వీనర్ పీరా, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులుడు శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లయ్యయాదవ్, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్‌యాదవ్, బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి కోరా రు. గుత్తి ఆర్ఎస్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లారు. పలు చర్చిల వద్ద ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మరోసారి జగన్‌ను సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖాజాఖాన్, వరదరాజులు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బేడల వెంకటరాముడు, మధుసూదన్ రెడ్డి, జీఎం బాషా, శామ్యూల్, మైనార్టీ జిల్లా నాయకులు జీఎం బాషా, సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, మురళి ఆచారి, అంగడి బాషా, అబ్దుల్, గద్దల మస్తాన్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించండి



ప్రచారం చేస్తున్న నాయకులు

యాడికి: తాడిపత్రి ఎమ్మెల్యేగా కేతిరెడ్డిపెద్దారెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు తలారి నాగేష్ కోరారు. కేతిరెడ్డి పెద్దారెడ్డికి మద్దతుగా ఆదివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని రాయలచెరువు ఉప్పరవీధిలో 4వ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీగా శంకర్ నారాయణను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో రవికాంత్ చౌదరి, శివయ్య, జిలాన్, వెంకటనారాయణ రెడ్డి, హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్టు

శింగనమల: మండలంలోని ఆకులేడులో అక్రమంగా మద్యం అమ్ముతున్న పెద్దన్న అనే వ్యక్తిని ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. అతడి నుంచి 23 బాటిళ్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామన్నారు.